ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్రలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై అవగాహన కల్పించాలన్నారు. రైతులకు ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సయ్యద్ ఫారూఖ్, జవహర్ పాల్గొన్నారు.

చల్లాను గెలిపించాలి..

భూత్పూర్, ఏప్రిల్ 29 : మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని వెల్కిచర్ల, శేరిపల్లి, హస్నాపూర్, కప్పెట, కొత్తమొల్గర, పాతమొల్గర, కరివెన గ్రామాల్లో వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

మక్తల్‌ను మరింత అభివృద్ధి చేస్తాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, ఏప్రిల్ 29: అభివృద్ధిలో మక్తల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని ఎడవెల్లి, పులిమామిడి, చిన్నపొర్ల గ్రామాల్లో పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు పెద్దఎత్తున చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు రూ.10లక్షలతో ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదేండ్లలో ఏం అభివృద్ధి చేసిందో బీజేపీ అభ్యర్థి డీకే అరుణను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి బాలకృష్ణారెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు మణెమ్మ, సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, దుర్గం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను అడ్డుకోండి

మరికల్, ఏప్రిల్ 29: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చి చిత్తనూర్, ఎక్లాస్‌పూర్, జిన్నారం, కన్మనూర్ రైతులను ఆగం చేసిన బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని పాలమూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అన్నారు. మండలంలో ఆయన సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని, రైతులపై తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. ఈ కంపెనీకి అనుమతులు ఇచ్చిన బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవడంతో పాటు బీజేపీ నేతల ఇండ్ల వద్ద ధర్నాలు చేయాలన్నారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్ రెడ్డి, నాయకులు విజయ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, చెన్నయ్య, జిన్నారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో మున్సిపాలిటీలో అశ్లేషరెడ్డి ప్రచారం

జడ్చర్ల, ఏప్రిల్ 29: కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి తరపున ఆయన సతీమణి అశ్లేషరెడ్డి సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

PUBLIC NOTICE

This is to inform the general public that G.Srinivas is the owner of land admeasuring 14 guntas or land admeasuring 1694 sq.yds., in survey no. 101/E3 situated at Hajipur Village, Achampet Mandal, Mahabubnagar District who acquired the same vide Registered Release deed no. 7710/2018 dated 16-11-2018. The original link document Registered sale deed no. 2259/2013 dated 24-6-2012 is lost. Whosoever has found the above mentioned original documents and whoever has got any claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

J.SIVANESAN, Advocate

కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 29: ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ తమ కార్యాచరణను ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ ఆర్ ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాస్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వర్గీకరణకు కాంగ్రెస్ మద్దతు ఉంటుందని అంటూనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదిగలను విస్మరిస్తుందన్నారు.

అక్రమ రవాణా చేస్తే చర్యలు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 29: అక్రమంగా మద్యం, డబ్బు సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. సోమవారం మక్తల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముమ్మరంగా తనిఖీ చేయాలన్నారు.

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS07HJ-0166	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2016

పై వాహనం తేదీ: 30-04-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 | Ziauddin Mohd 9949237303

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Azar Ali Khan S/o Aswaq Ali Khan, aged 30 years, Occ: Business, R/o H.No.4-1-99/2, Ramaiahbowli, Mahabubnagar Dist., **Applicant/ Borrower** Smt. Haji Begum W/o Aswaq Ali Khan, aged 46 years, Occ: House wife R/o H.No.4-1-99/2, Ramaiahbowli, Mahabubnagar ., **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY: Residential House plot No.271, total extent 150 Sq.Yards, in Sy.No.27 situated in the limits of Hasnapur Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Plot No.270, **West:** Plot No.272, **North:** 30 ft. road, **South:** Plot No.294.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Pandla Praveen Kumar S/o Pandla Ramulu, aged 39 years, Occ: Business, R/o H.No.7-2-20/A, New Premnagar, Mahabubnagar Dist., **Applicant/ / Borrower** Pandla Ramulu S/o P. Thirumalaiah, aged 69 years, Occ: Business, R/o H.No.7-2-20/A, New Premnagar, Mahabubnagar **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY: Residential House plot No.69/B, total extent 97.33 Sq.Yards, in Sy.No.171 situated in the limits of Boyapally, Mahabubnagar Dist., **Bounded by: East:** Plot No.67, **West:** 25 ft. road, **North:** Plot No.69/A, **South:** Plot No.70.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విధులను నిర్లక్ష్యం చేయొద్దు

- నిఘా వ్యవస్థను మరింత పటిష్టపర్చాలి
- ఐజీ సుధీర్‌బాబు

మూసాపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐజీ సుధీర్‌బాబు

మూసాపేట, ఏప్రిల్ 29 : విధులను నిర్లక్ష్యం చేయొద్దని, ఎన్నికల సమయంలో నిఘా వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని ఐజీ సుధీర్‌బాబు సూచించారు. సోమవారం మూసాపేట పోలీస్‌స్టేషన్‌ను ఐజీతోపాటు డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐజీ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది వివరాలతోపాటు రికార్డులు, కేసుల వివరాలపై ఆరా తీశారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలపై సూచనలు చేశారు. విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అడ్డాకుల మండలం శాఖాపూర్ శివారులోని ఎల్అండ్‌టీ టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీని పరిశీలించారు. అనంతరం జిల్లా పరిస్థితులపై ఎస్పీ హర్షవర్ధన్ వారికి వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించి తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, సీఐ రామకృష్ణ, ఎస్సైలు సుజాత, శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు

- పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధారోహిణి

పాలమూరు, ఏప్రిల్ 29: మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారతదేశ స్థిరమైన అభివృద్ధి కోసం మత్స్య సాగు ప్రాసెసింగ్ మార్కెటింగ్‌లో ఆవిష్కరణలు అనే అంశంపై ఒక రోజు జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ కల్పనల ఆధారంగా మత్స్య పరిశ్రమ ఉత్పాదకతకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల మంది ప్రజలు ఆర్థికంగా మత్స్య సంపదపై ఆధారపడి ఉన్నారన్నారు. అదేవిధంగా తీరప్రాంత చేపల పెంపకం ఆక్వా కల్చర్ ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు, తీరప్రాంత మానవ జనాభాలో ఎక్కువ మందికి ఉద్యోగాలు జీవనోపాధిని సృష్టిస్తాయని, చేపల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉండి రోగనిరోధక శక్తి పెంచుతాయని అన్నారు. అనంతరం నేషనల్ సెమినార్‌కు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా హాజరైన జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధారోహిణి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగం తర్వాత మత్స్య పరిశ్రమకే అధిక ప్రోత్సాహాన్నిస్తుందన్నారు. ఒకప్పుడు నీరు తక్కువగా ఉండే మహబూబ్‌నగర్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా కాల్వలు, నదులు, చెక్‌డ్యాంల ద్వారా పుష్కలమైన నీరు అందుబాటులో ఉందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్, టెక్నికల్ సెషన్స్ వన్‌లో రిసోర్స్ పర్సన్ డా.ముత్తపకవి, మూడవ సెషన్‌లో రిసోర్స్ పర్సన్ అసిసెంట్ ప్రొ.డా.రాజశేఖర్, టెక్నికల్ సెషన్ ఫోర్‌లో ఫీల్డ్‌లో రిసోర్స్ పర్సన్ మోహన్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్, రిసోర్స్‌పర్సన్ డా.భానుప్రకాశ్ మత్స్యశాఖ అభివృద్ధిని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాద గంగాధర్, అమీనాముం తాజ్‌జహాన్, కోఆర్డినేటర్ డా.విజయలక్ష్మి, కోఆర్డినేటర్ లావణ్య, కన్వీనర్, జంతుశాస్త్ర విభాగాధిపతి స్వాతి, అధ్యాపకులు, టెక్నికల్ సపోర్ట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పీయూలో ఘనంగా స్వాగతోత్సవం

పాలమూరు, ఏప్రిల్ 29: మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగతోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీయూను ఎంచుకున్నందుకు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని, ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. జీవితంలో ఉన్నతస్థితికి ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డా.నాగసుధ, డా.అర్జున్‌కుమార్, జావీద్‌ఖాన్, డా.అరుంధతి, డా.పర్వతాలు, డా.శ్రీధర్‌రెడ్డి, డా.రవికుమార్, రామ్మోహన్, జ్ఞానేశ్వర్, డా.రవీందర్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీజు సకాలంలో చెల్లించాలి

పాలమూరు, ఏప్రిల్ 29 : మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో సోమవారం జిల్లా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాళ్లతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ కళాశాలల్లో ఫలితాల పెంపు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కళాశాలల్లో ఫీజుల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు వచ్చేనెల 2వ తేదీగా పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు కళాశాలల్లో ఉత్తీర్ణత పెంపు కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఒకటి లేదా రెండు సబ్జెక్టుల్లో ఫెయిలైన విద్యార్థులకు తగిన రీతిలో తరగతులు నిర్వహించాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులతో పాటు ఇంప్రుమెంట్ పరీక్షలు రాసే విద్యార్థులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల ద్వారా ఫీజులు చెల్లించాలన్నారు. అదేవిధంగా వచ్చేనెల 24 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో 15 కళాశాలల ప్రిన్సిపాళ్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే శ్రీరామ రక్ష

పాలమూరు, ఏప్రిల్ 29 : సోమవారం గండీడ్, మహమ్మదాబాద్ మండలాల బూత్‌స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష అని, పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

ఎన్నికల్లో ప్రభావిత అంశాలపై దృష్టి పెట్టాలి

సూచనలు ఇస్తున్న కాలురామ్ రావత్

నారాయణపేట, ఏప్రిల్ 29: ఎన్నికల్లో ప్రభావిత అంశాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పోలీస్ అబ్జర్వర్ డీఐజీ కాలురామ్ రావత్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పేట జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా డీఐజీ కాలురామ్ రావత్ వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేశ్ గౌతమ్ పూల మొక్కను అందజేసి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సింగారం చౌరస్తా వద్ద ఉన్న దత్త బృందావన్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్, కౌంటింగ్ హాల్, ఈవీఎం పంపిణీ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

ప్రతి వాహనాన్ని పరిశీలించాలి : ఎస్పీ

మరికల్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నారాయణపేట జిల్లా లాల్‌కోట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సోమవారం ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశా లు పాటించాలని పోలీసులకు సూచించారు. రాత్రి సమయంలో కూడా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అన్నారు. రూ.50వేల కంటే ఎక్కువ డబ్బు ఉంటే తగిన పత్రాలు చూపాలని, రూ.10లక్షల కంటే ఎక్కువ పట్టుబడితే ఇన్‌కం టాక్స్ శాఖ వారికి తెలుపాలని సూచించారు. మరికల్ ఎస్సై మురళి ఉన్నారు.

నగదు పట్టివేత

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పేట మండలంలోని ఎక్లాస్‌పూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. సోమవారం రూ.4లక్షల 37వేలు పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. గుర్మిట్కల్ నుంచి చిన్నపొర్లకు వెళ్తున్న నర్సింహులు అనే వ్యక్తి వద్ద రూ.85,500 గుర్తించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పేట ఎస్సై వెంకటేశ్వర్లు ఆ డబ్బును గ్రీవెన్స్ కమిటీకి అప్పగించారు. అలాగే జిలాల్‌పూర్ బార్డర్ చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో యాద్గీర్ నుంచి వస్తున్న ముగ్గురు వ్యక్తులు రాథోడ్ శంకర్ వద్ద రూ.2లక్షలు, చౌడప్ప వద్ద రూ.లక్ష, వెంకటేశ్ వద్ద రూ.52వేలు గుర్తించారు.

పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

నారాయణపేట, ఏప్రిల్ 29 : అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) గరిమా నరుల సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. వివిధ విభాగాలకు సంబంధించిన పనితీరును పరిశీలించారు. పోలీసుల జీతాలు, అలవెన్సులు, మెడికల్ బిల్లులు, నేరాలకు సంబంధించి నెలవారి రిపోర్ట్, నూతన సాంకేతిక వ్యవస్థ తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. జిల్లాలోని సీసీ కెమెరాలు, డయల్ 100, ఎస్‌బీ టీం, పాస్‌పోర్ట్, పోలీస్ ఆయుధాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్పీ సీఐ రాంలాల్, ఆర్ఐ నర్సింహ, డీసీఆర్‌బీ ఎస్సై సునీత తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా వసూలు చేస్తారా?



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగార్జునరెడ్డి

- 200 యూనిట్ల ఫ్రీ కరెంటుకు బిల్లు ఎలా ఇస్తారు?
- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల నిలదీత

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు ఆరు గ్యారెంటీల్లో 200 యూనిట్ల విద్యుత్‌కు బిల్లులెలా వసూలు చేస్తారని వైస్ ఎంపీపీ రాధిక ప్రశ్నించారు. అడ్డాకుల ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలపై వైస్ ఎంపీపీ రాధిక మాట్లాడుతూ ఒక వైపు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు సంబంధిత శాఖ మంత్రి 200 యూనిట్లలోపు బిల్లులు కట్టవద్దని చెబుతుండగా, విద్యుత్ అధికారులు ప్రజలతో బలవంతంగా బిల్లులు ఎందుకు కట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు ఏఈ మాట్లాడుతూ ఇకపై ఎలాంటి బిల్లులు వసూలు చేయకుండా చూసుకుంటానని చెప్పారు. అదేవిధంగా తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్ మాట్లాడుతుండగా, ఎంపీపీ నాగార్జునరెడ్డి కలుగజేసుకొని గ్రామాల్లో సర్పంచులు పదవీకాలం ముగిసిందని, ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేలా చొరువ చూపాలన్నారు. గుడిబండ ఎంపీటీసీ శకుంతల మాట్లాడుతూ గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకుంటున్నవారికి ఇసుక ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసులు, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, గణేశ్, ఎంపీవో విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఆంక్షలున్నా తొలగని పోస్టర్లు!

మందిపల్లిలో ఇండ్లకు అలాగే ఉంచిన పోస్టర్లు, బ్యానర్లు

ధన్వాడ, ఏప్రిల్ 29: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు. వివిధ పార్టీలకు చెందిన పోస్టర్లు, స్టిక్కర్లు ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. వాల్ పోస్టర్లను, జెండాలను, విగ్రహాలను కనిపించనివ్వకూడదనే విషయాన్ని స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి పార్టీ వారు ఇండ్లకు డోర్ స్టిక్కర్లతో పాటు వాల్ పోస్టర్‌లు అతికిస్తున్నారు. వాటిని తొలగించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజలు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాల్ పోస్టర్లను తొలగించాలని కోరుతున్నారు.

ప్రాంగణ ఎంపికలకు 166 మంది హాజరు

పాలమూరు, ఏప్రిల్ 29: స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో సోమవారం లైబ్రరీ ఆడిటోరియంలో హెటిరో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు పీయూ ప్లేస్మెంట్ అధికారి డా.అర్జున్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పీజీ ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారన్నారు. ప్రాంగణ ఎంపికలకు 166 మంది అభ్యర్థులు రాగా, ఫలితాలు వారం రోజుల్లో వెల్లడించనున్నట్లు హెటిరో ల్యాబ్స్ హెచ్ఆర్ తెలిపారు.

నేడు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

కోస్గి, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మంగళవారం మండలంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు కొడంగల్ ఎలక్షన్ ఇన్‌చార్జి, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. సర్జఖాన్‌పేట్, తొగాపూర్, నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించే ప్రచారానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

కవులు, రచయితలపై దాడి తగదు

పాలమూరు, ఏప్రిల్ 29 : సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో అనేక అంశాలపై చర్చలు జరుగుతున్న సందర్భంలో హాల్ లోపలికి ఏబీవీపీకి చెందిన వారు వెళ్లి బ్యానర్ చింపి, సభను అడ్డుకొని డా.పసునూరి రవీందర్, ప్రొ.కాత్యాయని, నరేశ్‌కుమార్‌షూఫీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులపై దాడి చేయడం హేయమైన చర్య అని జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. రచయితలు, కవులపై భౌతిక దాడులను ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కోరారు.

దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

మరికల్, ఏప్రిల్ 29: ప్రతి ఒక్కరూ దేశభక్తితోఉండాలని, దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పాలమూరు విభాగ్ ప్రముఖ్ దేవేందర్ రాజు అన్నారు. ఆర్ఎస్ఎస్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యామందిర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

జింకల నుంచి పంటలను కాపాడాలి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 29 : కౌకుంట్ల మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల శివారు పొలాల్లో వందల సంఖ్యలో జింకలు సంచరిస్తున్నాయి. ఈ జంతువులు రైతులు వేసుకున్న పంటలను పాడు చేస్తున్నాయి. దీంతో పెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వెంకటగిరి గ్రామానికి చెందిన రైతులు తాసీల్దార్ ఎల్లన్నకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

ప్రశాంతంగా ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 29: ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా కొనసాగాయి. ఎస్సెస్సీలో 605మంది విద్యార్థులకు గానూ 518 మంది విద్యార్థులు హాజరయ్యారు. 80మంది గైర్హాజరయ్యారు. ఇంటర్‌లో 495 మంది విద్యార్థులకు గానూ 426 మంది పరీక్షలకు హాజరుకాగా, 69 మంది గైర్హాజరయ్యారు.

కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

ఊట్కూర్, ఏప్రిల్ 29: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంప్యూటర్ వేసవి శిక్షణ శిబిరాన్ని హెచ్ఎం సురేశ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. సౌకర్యార్థం కలెక్టర్ కోయ శ్రీహర్ష సహాయ, సహకారాలతో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ శిక్షణ బోధకురాలిగా సోనీని నియమించారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 29: ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీల అమలును తుంగలో తొక్కిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు అన్నారు. సోమవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మూసాపేట, ఏప్రిల్ 29 : పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రగతిశీల గ్రామ పంచాయతీ సిబ్బంది సోమవారం ఎంపీడీవో కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో జీతాలతోపాటు, సబ్బులు, నూనె, దుస్తువులు ఇవ్వడంతోపాటు తమపై ఇన్సూరెన్స్ చేసేవారని చెప్పారు. ఐదు నెలలుగా తమకు అవేవీ ఇవ్వడం లేదని, కుటుంబాలు ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు.

ఇసుక టిప్పర్ పట్టివేత: కేసు నమోదు

నవాబ్‌పేట, ఏప్రిల్ 29: జిల్లా కేంద్రంలోని టీడీ గుట్టకు చెందిన సత్యనారాయణ తన సొంత టిప్పర్‌లో ఉదండాపూర్ రిజర్వాయర్‌లో నుంచి అక్రమంగా మట్టిని ఫిల్టర్ ద్వారా ఇసుకగా మార్చి, జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా రుద్రారం గేట్ వద్ద పట్టుకొని టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశామని ఎస్సై అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు.

లభ్యమైన చిన్నారి ఆచూకీ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 29: అర్ధరాత్రి కనిపించకుండాపోయిన బాలుడు(3) సుమారు 20గంటల తర్వాత ప్రత్యక్షమైన ఘటన మహబూబ్‌నగర్ మండలం బొక్కలోనిపల్లిలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు, ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన ప్రకారం.. బొక్కలోనిపల్లికి చెందిన నాటలీ మంజుల, శేఖర్ దంపతుల ఇల్లు గ్రామ శివారులో ఉంది. మేస్త్రీ, కూలీ పని చేసుకుని జీవిస్తున్నారు. వీరికి హేమలత(7), నందిని(5), వంశీ(3) సంతానం. ఎండాకాలం కావడంతో ఆదివారం రాత్రి అందరూ ఇంటిముందు నిద్రించారు. అర్ధరాత్రి మెలకువ రావడంతో తల్లి మంజులకు బాబు వంశీ కనిపించలేదు. భర్త, పిల్లలతో కలిసి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఉదయం గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎస్సై విజయ్ కుమార్ క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలతో గాలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా, సోమవారం రాత్రి 8గంటల సమయంలో గ్రామంలోని ఓ ఇంటి వద్ద బాబు కనిపించగా, పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

ఇద్దరిపై కేసు నమోదు

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 29 : ఇద్దరు వేర్వేరు వ్యక్తులపై దాడి చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. అడ్డాకుల మండలంలోని కాటవరం తండాకు చెందిన జర్పులు జానమ్మపై ఈ నెల 19వ తేదీన ధన్వాడ మండలంలోని కొండాపూర్‌కు చెందిన రాజేశ్వరి దాడి చేసినట్లు తెలిపారు. జానమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్డాకుల మండలంలోని కందూరుకు చెందిన పవన్‌కుమార్‌పై గొల్ల వెంకటేశ్ దాడి చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.